# విశ్వసించడానికైన సవాలు

"అయినను మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" అంటూ పరిశోధించుకొనవలసిన ప్రశ్నను ప్రభువైన యేసు లూకా 18లో అడిగాడు (8 వ.).

కలత, అల్లరితో కూడిన తరంలో నేడు మనముంటున్నాం. మనం వార్తా పత్రిక తీసికొన్నా, రేడియోగాని, టి.వి. గాని తిప్పితే ఈ విషయం మన కన్నుల ముందుకు వచ్చి నిలుస్తుంది. లోకంలో కలహము, కల్లోలాలను గూర్చి వింటూ ఉంటాం. ప్రతి వానికి ప్రశ్నలున్నట్టు గోచరిస్తుంది గాని కొన్ని జవాబులే లభ్యమౌతాయి. స్థిరమైనది యేదీ వచ్చి తన స్థానాన్ని ఆక్రమించకపోయినా, "పాతది" తరచుగా తీసివేయబడుతుంది. దానితో విపత్కరమైన ఖాళీ ఏర్పడుతుంది.

ఈలాటి కాలంలో, జనులు తమ హృదయాలకు సమీపంగాను, ఆప్యాయంగాను ఉంచుకున్నవి ఎదిరించబడుతున్నాయి – వారి విశ్వాసంతో సహా. దేవునియందలి విశ్వాసం మీద నేరుగా ఎదిరింపు జరుగుతుంది. దేవుడు ఎంతో అవసరమని ఏ మాత్రమూ భావించలేని స్థితికి మానవ జాతి వచ్చి చేరుకొన్నట్టుంది. ఉదా: నాస్తికత్వం త్వరితంగా విస్తరిస్తూ ఉందని ఒక జనాభా సంఖ్యలో నివేదించబడింది.

బైబిలుమీద ఎడతెగని వ్యతిరేకతలు కొనసాగుతునే ఉన్నాయి. నవీన విమర్శ పాఠశాలలు బైబిలు మీద రేగుతున్నాయి. మానవాతీతమైన ప్రేరేపణ అంటే జనులు అపహసించడానికి మొదలుపెట్టారు.

అంతే కాదు క్రీస్తు ప్రభువు యొక్క దైవత్వం మీదకూడా వ్యతిరేకతలు కొనసాగుతునే ఉన్నాయి. గొప్ప ప్రవక్తగా, గొప్ప బోధకుడుగా, గొప్ప జీవితంగా, లేక గొప్ప తారగా ఆలోచించేవి యుక్తితో కూడినట్టు కన్పిస్తాయి. ఎవరి పాదాల వద్ద ప్రతివాని మోకాలు వంగాలో ఆ క్రీస్తు యేసును ఆలాటి భావాలుగల జనులు తమ జీవితానికి ప్రభువుగా ఆయనను అంగీకరించక పోవడం శోచనీయమే.

సందేహవాదం యొక్క అభ్యాసపు ఫలితాలు తప్పు, ఒప్పు అనే ఏ ప్రమాణం మీదనైనా విరుచుకు పడుతుంటాయి. "స్థానపు నైతిక శాస్త్రం" అనే క్రొత్త నీతి శాస్త్రాన్ని జనులు కనిపెట్టారు. తప్పు ఒప్పు అనే వాటి విషయంలో దేవుడు, బైబిలు, లేక క్రీస్తు యొక్క పలుకులమీద యికను ఏ మాత్రం ఆధారపడే వీలులేని పరిస్థితులు కల్పించ బడుతున్నాయి. నరుడు తన్ను తానే న్యాయాధిపతిగా చేసికొన్నాడు, అతని ఒకే "చట్టం," "ప్రేమ చట్టము."

అలాటప్పుడు, ఈ తరంలో క్రీస్తు మాటలు ఎంత సమంజసంగా ఉన్నాయో! "మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?"

ఈ పాఠంలో ఒక ప్రాముఖ్యమైన ప్రశ్నను మనం అడుగగోరతాం: "ఇరవై

ఒకటవ శతాబ్దంలో, దేవుని, క్రీస్తును, బైబిలును ఒకడు నమ్మగలడా?" విశ్వాసం పాతది కాలేదు, ఇరవై ఒకటవ శతాబ్దంలో కూడా మనం విశ్వసింపవచ్చునని స్థాపించడమే నా ఉద్దేశమై యుంది!

ఇది పలు విధాలుగా ప్రదర్శింపబడవచ్చు, కాని ఒకే ఆలోచనా మార్గంలో నిన్ను గైడ్ చేయాలనుకుంటున్నా – ఇరవై ఒకటవ శతాబ్దంలో విశ్వసించడం న్యాయమేనని చెప్పడం. వివేకం లేక వివాదం ద్వారానే సత్యం సంపూర్ణంగా కనుగొనబడదు; అదే సమయంలో, ఒకడు క్రైస్తవుడుగా మారినప్పుడు, తన వివేకాన్ని వదలి రమ్మని దేవుడు ఎదురు చూడడు.

మన పతనం గొలుసులా ఒక దానితో ఒకటి తగిలించే లింకులుగా నిర్మించబడింది. మన పతనం ముగించినప్పుడు, స్పష్టంగా నిర్వచింపబడిన లింకులను తిలకించుతూ, నీ సొంత విశ్వాసాన్ని నీవు పరీక్షించుకోవచ్చు. ఒక పాయింటువద్ద నిలిచి. "నేను యిక్కడవరకే గాని యికను ముందుకు వెళ్లలేను" అని నీవు చెప్పవచ్చు. నీ "విశ్వాసపు భాగాహార లబ్దము" ముక్కు సూటిగా చూపుతుంది. ఈ పుస్తకాన్ని నీకు యిచ్చిన వానితో నీవు ఈ సంగతి పంచుకో; తరువాత పతనానికి యిది ఆధారంగా ఉంటుంది.

ఇప్పుడు, మన అంశానికి తిరిగి వద్దాం. పలురకాలైన ఆలోచనలను మనం తాకవచ్చు, కాని ఈ అమరిక సహాయపడుతుందని నేను నిరీక్షిస్తున్నాను.

## దేవుడున్నాడని నమ్మడం న్యాయమే

"దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని కీర్తన. 14:1ఎ అంటుంది (కీర్తన. 53:1 కూడా చూడు). వివేకం లేని తనాన్ని రచయిత యిక్కడ సూచించడం లేదుగాని, తన చుట్టు ఆవరించియున్న ఎంతో గొప్ప సాక్ష్యాధారాలను చూడడానికి తన కన్నులు విప్పనొల్లని మనిషి యొక్క వెర్రి తనాన్ని చూపుతున్నాడు.

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది" అని కీర్తన. 19:1 తెలుపుతోంది. "ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృజింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటబడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు" అని రోమా 1:20 అంటుంది.

నేను చిన్నవాడనై యున్నప్పుడు, మాట్లాడేవారు తరచుగా సాధారణమైన ఉదాహరణను ఉపయోగించేవారు. వారు తమ గడియారమును చూపి, ఈ గడియారము చేసినవాడు ఎలాగున్నాడో, అలాగే ఈ ప్రపంచం యొక్క ఉనికి దాని నిర్మాత ఉన్నాడని తెలుపుతుంది అని వారు అనేవారు. ఈ ఉదాహరణ సర్వ సాధారణమయ్యేంత తరచుగా ఉపయోగింపబడింది – కాని జనులు గుర్తించగలిగినంతకంటెను అది చాల గూఢమైనది లేక సంపూర్ణమైనది.

దేవుని ఉనికికి దీర్ఘమైన వాదం నేను చేయబూనితే, మూడు అంచలుండే ఒక గోపురంను కడతాను. అడుగు భాగాన్ని (1) ఉనికి అని అంటాను. దానికి పైనున్నది

(2) క్రమము అని, దానికి పై దాన్ని (3) నమూనా లేక ఉద్దేశము అని చూపుతాను:




గడియారము యొక్క ఉదాహరణను ఉపయోగించి, ప్రతి మెట్టును క్లుప్తంగా వివరిస్తాను:

**ఉనికి**: గడియారం ఉంది. అది యిక్కడుంది. దాని ఉనికి వాస్తవం. అది ఎక్కడో ఒకచోటనుండి వచ్చియుండాలి.

**క్రమము**: గడియారం ఉండడం మాత్రమే కాదు, అది క్రమబద్ధంగా నడుస్తుంది. అది పలువిధములైన, ముళ్లు, చక్రాలు, స్ప్రింగులు, మిగిలిన అనేక భాగాలు ఒక యూనిట్‌గా పని చేసేలా నిర్మించబడింది. ఆ భాగాలన్నీ క్రమబద్ధంగా పని చేసినప్పుడు, కొల పరిమాణం ప్రకారం నిలిచియుంటుంది.

**నమూనా**: ఈ గడియారం క్రమంగా ఆడేది మాత్రమే కాదు, అది అలా జరిగించడంలో ఒక ప్రత్యేకమైన ఉద్దేశాన్ని సహా నెరవేర్చుతుంది. దానిని చేసిందెవరైనా, చేసినవాడు దాని కొరకు ఒక స్థిరమైన కార్యాన్ని ఉద్దేశించాడు, అది దాని ఉద్దేశాన్ని సఫలం చేస్తుంది: అది కాలాన్ని చూపుతుంది.

అలాగే, మనం విశ్వంవైపు చూస్తుండగా, దాని నిర్మాతయందు విశ్వాసముంచడానికి ఈ మూడు లైనుల్లో వాదం చూపవచ్చు: (1) విశ్వం ఉంది. (2) పైగా, అది ఒక క్రమమైన పద్ధతిలో పని చేస్తుంది; ఆకాశ సంబంధమైన దేవుని గొప్ప గడియారాలమీద ఆధారపడి మనం గడియారాలను తయారీ చేసికొంటున్నాం. (3) నమూనా (ఉద్దేశం) ప్రతి గడ్డిపూచ మీదను, ప్రతి వృక్షంమీదను కన్పిస్తుంది.

దేవుని ఉనికికి వ్యతిరేకంగా చేసే సాధారణ వాదన, వాస్తవానికి పై రెండు అంచలమీదనే: క్రమము, నమూనా అనే వాటిమీద. వరదలు, తుఫానులు, భూ కంపాలు, లేక తన జీవితంలో ఎదుర్కొనే విపత్తులను ఒకడు చూపవచ్చు. వీటిని బట్టి, దేవుడు లేడు అనే నిర్ణయానికి వస్తాడట. ఏదియెలాగున్నా, అది అలా భావించాలే గాని తార్కికంగా నడిపించదు.[1]

వీటిని లోతుగా ఆలోచించడానికి సమయం చాలదు. అందువలన, గోపురం యొక్క పునాది మీదనే మన దృష్టిని కేంద్రీకరించుదాం – **ఉనికి**.

గడియారం యొక్క ఉదాహరణకు తిరిగివద్దాం. కాలిదారిలో చెడిపోయిన వాచ్ పడియుండడం మనకు కనబడింది అనుకుందాం. అది పడిపోయింది, అంతే కాదు కాలి క్రిందపడింది కూడా. అది సరిగా ఆడేది లేదు సరిగదా. కనీసం అది అసలు ఆడేదే లేదు. అంటే, ఆ గడియారం యొక్క నిర్మాణకుడు లేడనా దాని భావం? లేదు సుమీ! రుజువు యింకా ఉంది – అది స్పష్టంగా ఉంది, గ్రహింపగలిగేలా ఉంది – దాని

చెడిపోయిన స్థితిలో సహా గడియారం యింకా ఉంది.

అది ఉన్నట్టయితే, అది ఎక్కడనుండి వచ్చింది?

రెండు రకాలైన ఉనికి ఉన్నట్టు చెప్పబడింది: మనస్సు మరియు పదార్థం (Mind and Matter). ఏదీ లేని స్థితినుండి ఏదీ రాలేదు గనుక, ఏదో ఒకటి శాశ్వతమైనదిగా నిలిచి తక్కిన వాటినన్నిటిని కలుగజేసినదై ఉండాలి. మనస్సు (Mind) నిరంతరం నిలిచి ఉండి పదార్థాన్ని (Matter) పుట్టించైనా అయ్యుండాలి, లేదా పదార్థమే (Matter) శాశ్వతమైనదైయుండి మనస్సును (Mind) పుట్టించినదైనా అయ్యుండాలి. జీవములేని, ఆలోచనలేని, నీతికి సంబంధంలేని పదార్థం సజీవమైన, ఆలోచనగల, ఉద్వేగంతో కూడిన మనస్సును దాని మనస్సాక్షితో కూడా పుట్టించిందనే ఆలోచనకూడా చేయలేం; గనుక మనస్సే పదార్థాన్ని పుట్టించి ఉండాలి: నిత్యమైన మనస్సు పదార్థాన్ని (Matter) పుట్టించి ఉండాలి.

జిమ్ వాల్డ్రన్ అనే నా స్నేహితుడు దీన్ని ఉదహరించాడు. అతడు పాకిస్తానుకు విమానంలో పయనించుతూ రష్యా దేశస్థుని ప్రక్కనే కూర్చున్నాడట. వారిద్దరు సంభాషణ లోనికి దిగారు త్వరలోనే వారి మాటలు మత సంబంధమైన దిశగా నడిచాయి. ఈ లోకాన్ని దేవుడు సృజించాడని రష్యా దేశీయుడు నమ్మకపోయాడు. చివరికి, "రష్యాలో చిన్న పిల్లలు మట్టి బొమ్మలు చేసికొంటారా?" అని జిమ్ అతన్ని అడిగాడట. అందుకు అతడు చిరునవ్వుతో, రష్యాలో చిన్న పిల్లలు మట్టితో బొమ్మలు చేసికొంటారని ఒప్పుకున్నాడట.

"ఇది స్వారస్యంగా ఉంది. మా దేశంలో కూడ చిన్న పిల్లలు మట్టి బొమ్మలు చేసికొంటారు. వాస్తవంగా, ప్రపంచంలో ఏ భాగానికి వెళ్లినా పిల్లలు మట్టి బొమ్మలు చేసికొన్నట్టు నేను చూచాను. అయితే, నేను ఒకటి మాత్రం చూడలేదు, ఏమంటే: మట్టి బొమ్మ చిన్న బిడ్డను చేసినట్టు నేనెక్కడా చూడలేదు" అని జిమ్ అతనితో అన్నాడట.

"మనస్సు" (Mind) మరియు "పదార్థం" (Matter) అనే దాని విషయంలో పాయింట్ త్వరగా బయటపడింది. పదార్థాన్ని (Matter) ఉపయోగించుకొని మనస్సు (Mind) దాని మార్పు చేస్తుంది గాని, దీన్ని వెనుకకు త్రిప్పలేం. చిరునగవుతో, "చిన్న పిల్లలు మట్టి బొమ్మలు చేయడాన్ని తేలిగ్గా నమ్మవచ్చు గాని, మట్టి బొమ్మలు చిన్న పిల్లలను చేస్తాయంటే నమ్మలేమని" జిమ్ ముగించాడట.

ఏదో ఒకటి ఉనికిలో ఉన్నందున, నిరంతరం ఏదో ఒకటి ఉండి తీరాలి –ఎందుకంటే ఏమీ లేనిదానినుండి ఏదో ఒకటి రాదు. ఈ లోకంలో నిరంతరంగా ఉందా, లేక ఏదో ఒక పాయింట్ వద్ద అది నిర్మింపబడిందా?

ఆయా శాస్త్ర విభాగాల్లోనుండి నలభై మంది శాస్త్రవేత్తలు వ్రాసిన *The Evidence of God in an Expanding Universe*, అనే పుస్తకాన్ని కొన్ని సంవత్సరాల క్రితం చదివి ఎంతో ఆనందించాను. ఈ విశ్వం "క్షీణించి పోతుందని" ఆయా శాస్త్ర విభాగాల్లో వారు చేసిన పరిశోధనా ఫలితంగా వారు కనుగొన్న వాటిని రుజువులుగా చూపడం బహు మనోహరంగా ఉంది. తనంతట తానే మండుతున్న మంట, తిరుగుతున్న బొంగరము వంటి యితర ఉదాహరణలు పోల్చబడ్డాయి. నీవు ఏ విధంగా చూచినా,

రెండు సత్యాలు విదితమై యున్నాయి: (1) విశ్వం శాశ్వతమయ్యింది కాదు, మరియు (2) ఏదో యొక అంశం వద్ద దానికి ఆరంభముంది.[2]

ఏమీలేని స్థితిలోనుండి ఏదీ రాలేదు గనుక, ఈ మహా విశ్వానికి చాలినంత శక్తి ఈ విశ్వాన్ని వివరించడానికి అవసరమైనట్టు మనలను విడుస్తుంది. అది ఏదో ఒక విధమైన నిత్యమైన మనస్సు (Mind) అయ్యుండాలి – మరో మాటల్లో, దేవుడు ఉండి తీరాలి.

నీ చుట్టూ పారజూడు. నీవు నివసిస్తున్న యిల్లు తనంతట అదే వచ్చిందా? ఈ పాయింటును హెబ్రీ. 3:4 మంచిగా సంక్షిప్తం చేస్తుంది: "ప్రతి యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును, సమస్తమును కట్టినవాడు దేవుడే."[3]

## సమస్తమును నిర్మించినవాడు దేవుడేయని నమ్మడం న్యాయమే

తప్పు కానేరని గురుతైయున్న విశ్వం వైపు చూపి, దానికి నిర్మాత ఉండాలని నమ్మడం న్యాయ సమ్మతమని చెప్పుతున్నాం. ఈ ఆలోచనను వెనుకకు త్రిప్పి ఆ దిశనుండి యిప్పుడు మనం చూద్దాం: వాస్తవానికి ఈ నిర్మాత విశ్వాన్ని నిర్మించాడు. అది ఆకస్మిక సంభవంవలన కలుగలేదు. అది నిర్మించబడింది; అది క్రమంగా చేయబడింది, నమూనాతో అది చిత్రించబడింది.

విషయం యొక్క అంతరంగంలోకి వెళ్ళదాం. సమస్తమును దేవుడు నిర్మించాడు అనేది న్యాయ సమ్మతం గనుక దేవుడు మానవుని నిర్మించాడు అనేది కూడా న్యాయమైనదే – నిన్ను నన్ను దేవుడు నిర్మించాడు.

కొద్ది సేపటికి ముందు నేను గోపురాన్ని పరిచయం చేసినప్పుడు. ఈ "రుజువులను" నరునికి వర్తింపజేయకుండ ఆగాను. ఏదియెలాగున్నా, నేనేమి మాట్లాడుతున్నానో దానికి అతి సుందరమైన ఉదాహరణ మానవుడై (నరుడై) ఉన్నట్టు నేను భావిస్తున్నాను.




కొన్ని క్షణాలపాటు నిన్ను నీవు చూచుకో. మానవ దేహం వంటి యంత్రమేదీ

లేదు. మానవ హస్తమువంటి యంత్ర పరికరం ఏదీలేదు.[4] మానవ నేత్రంవంటి కెమెరా ఏదీలేదు. మానవ గుండెవంటి పంపు ఏదీలేదు. తన్ను తాను శీతలం చేసికొనే, తన్ను తాను బాగు చేసికొనే మానవ చర్మం వంటి దిద్దుబాటు ఏర్పాటు ఏదీలేదు. మానవ అంతరంగ అవయవాలను పోలిన కర్మాగారం ఏదీలేదు. దావీదు మాటల్లో చెప్పాలంటే, "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టు చున్నవి" (కీర్తన. 139:14).

ఉదాహరణకు మానవ మనస్సునే తీసికొందాం – వింతైన కంప్యూటర్స్ ఉన్న యుగంలో మనం ఉన్నాం; న్యూ యార్క్ పట్టణంలో, ఆకాశాన్నంటే భవనాలన్నిటియంత పెద్ద కంప్యూటర్‌ను నీవు కట్టగలిగినా, ఒక చిన్న బిడ్డ యొక్క మనస్సులో దాగియున్న శక్తికి, సామర్థ్యానికి, లేక నిర్మాణాత్మకమైన నేర్పుకు సాటి కానేరదు!

మనం అల్ప జీవుల్లోనుండి పైకి వచ్చామని పరిణామ సిద్ధాంతం అంది. ఆ సిద్ధాంతం ప్రకారం, తక్కిన జంతువులతో పోల్చితే మనం బలవంతులం, పెద్దవారం, వేగమైన వారం కాము గనుక మనం మన మనస్సులను వృద్ధి చేసికొన్నామని చెప్తుతుంది – అయితే వాస్తవమేమంటే మన మెదడుకు ఉన్న శక్తి సామర్థ్యాల్లో కేవలం ఒక అల్పమైన శాతాన్ని మాత్రమే మనం పెంచుకొన్నాం. "చావక బ్రతికియున్న" సిద్ధాంతంమీద మానవ జాతియొక్క పురోభివృద్ధి వివరించవల్లపడదు. సామాన్యమైన వాస్తవమేమంటే, దేవుడు మనకు మనస్సులను కలిగించాడు; ఆలోచన కలిగిన జీవి మనకు ఆలోచన కలుగజేశాడు.

నేను దీన్ని తిరిగి అంటున్న: దేవుడు నరుని నిర్మించాడన్నది న్యాయ సమ్మత మయ్యింది. మనం పూర్వపు కోతివంటి ప్రాణిలోనుండి వచ్చామనే దానికంటే, దేవుని స్వరూపమందు మనం నిర్మింపబడ్డామని నమ్మడం మరి ఎక్కువ న్యాయ సమ్మతంగా ఉంది (ఆది. 1:26)!

## దేవుడు నరునికి ప్రత్యక్షత అనుగ్రహించాడని నమ్మడం న్యాయ సమ్మతం

దేవుడు లోకమును నిర్మించినట్లయితే, తాను ఎక్కడనుండి వచ్చాడు, తాను యిక్కడ ఎందుకు ఉన్నాడు, ఈ జీవితాన్ని గూర్చిన సమాచారమేమి అనే విషయాలను ఆయన నరునికి తెలియజేశాడని విశ్వసించడం న్యాయ సమ్మతం.

ఒక రోజున పనినుండి నీవు యింటికి తిరిగి వచ్చినప్పుడు, ఒక పెద్ద, మెరుస్తున్న, యంత్రమొకటి నీ యింటి ముందున్న ఖాళీ స్థలంలో పడియుందనుకుందాం. అది రమ్యమైన పరికరాలతో, బహు విశేషమైన పని కొరకు నిర్మింపబడిందనుకుందాం. ఏదియేలాగున్నా, అది ఎలా పని చేస్తుందో, దేనికి ఉపయోగపడుతుందో వగైరాల సమాచారానికి సంబంధించి ఏ పుస్తకం గాని, లేదా ఆ యంత్రంమీద ముద్రగాని, వాడే తీరుగాని యివ్వబడలేదనుకో. ఆ పరికరం దేనికి చిత్రించబడిందో నీవు ఎన్నడు ఎరుగలేదనుకో, దానితో రెండింటిలో ఏదో యొక తీర్మానానికి వచ్చి చేరుకుంటావ్: (1) దాని ఉద్దేశాన్ని గూర్చి చెప్పకముందే దాని నిర్మాత చని పోయినవాడైనా అయ్యుండాలి,

లేదా (2) దాని నిర్మాత వెర్రి పట్టినవాడైనా అయ్యుండాలి.

ఈ చుట్టునున్న లోకాన్ని మనం చూస్తున్నప్పుడు – మానవునిచే నిర్మింపబడిన ఏ యంత్రంకంటెను మిక్కిలి చిక్కైనదిగాను, అనేక భాగాలతో కూడినదిగాను ఉన్నందున, దాని నిర్మాత (సృష్టికర్త) ఈ జీవితం యొక్క ఉద్దేశమేమో మనకు బయలుపరచకుండా ఉన్నట్టయితే, ఆయన చచ్చాడనో లేక వెర్రి వాడయ్యాడనో తలంచేవారమే. అయితే దేవుడు ఆ రెండింటిలో దేనికీ చెందడు! అందువలన ఆయన సమాచారాన్ని అందించాడనే తీర్మానానికి మనం రావలసివస్తుంది. దీనికి సంబంధించిన కీలక సమాచారం హెబ్రీ. 1:1, 2 దాఖలు చేయబడింది న్యాయ సమ్మతమే "... దేవుడు ... మాట్లాడాడు."

దేవుడే సమాచారం అందించాడంటే, తప్పు, ఒప్పులను గూర్చిన కొన్ని ప్రమాణాలు ఉన్నాయన్న మాటే. కేవలం నరుడు తానే ప్రమాణం కానేరడు. ఇందును గూర్చి బైబిలు యిలా అంటుంది: "... తమ మార్గము నేర్పరచుకొనుట నరులవశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" (యిర్మీయా 10:23).

అయితే ఆ సందేశమేమి? అధికమైన శక్తిచేత ప్రేరేపితమైనవై అన్నట్టు నేడు అనేక గ్రంథాలు చెప్పుకుంటున్నాయి – ఆయా అంశాల వద్ద అవన్నీ పరస్పర విరుద్ధాలుగానే ఉన్నాయి. గనుక దేవుని ప్రత్యక్షత ఏదో ముక్కు సూటిగా చెప్పవలసియుంది. ఇంకొక మెట్టుకు మన ఆలోచనను తీసికొని పోదాం: దేవుడు నరునికి యిచ్చిన ప్రత్యక్షత బైబిలు అని నమ్మడం న్యాయ సమ్మతం.

బైబిలు యొక్క దైవప్రేరేపణకు లెక్కలేనన్ని రుజువులున్నాయి: ఏకత్వము, ప్రాచీనత, నవీనత్వం, చారిత్రక, భౌగోళిక తప్పు లేమి, సరళత్వము, ప్రభావితం, లయముకానిది, నెరవేర్చబడిన ప్రవచనాలు మరియు యితరాలు యింకా రుజువులుగా నిలిచాయి. సమయం పరిమితిగా ఉన్నందున, మనం ప్రారంభించిన ఆలోచన మీదనే నిలిచి ఉందాం. దీన్ని ఆలోచించు: దేవుడు లోకాన్ని చేసి, ఈ లోకంలో ఆయన నరుని ఉంచి, ఆయన ప్రత్యక్షతను అతనికి యిచ్చియున్నట్టయితే, దేవుని లోకంలో జీవించడానికి అది బహుగా సరిపడే ప్రత్యక్షతయై ఉంటుందని నమ్మడం న్యాయం కాదా?[5]

లోకం యావత్తును ఒకసారి తిలకించు. లోకంలో నరుడు బహుగా వర్ధిల్లిన దేశాలేవో, ఎక్కడ మానవ అవసరతలు చాలినంతగా తీర్చబడ్డాయో, మానవ జీవితం ఎక్కడ ఎక్కువగా కాపాడబడి గౌరవించబడిందో గుర్తించు – కనీసం గతంలో – ఆయా దేశాల్లో బైబిలు ఎక్కువ ప్రభావాన్ని కనుపరచినట్టు నీవు కనుగొనగలవు.[6]

లోక వ్యాప్తంగా పౌలుయొక్క మాటలు సత్యమని రుజువు చేయబడ్డాయి: "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమోతి 3:16, 17).

దైవ ప్రేరేపణ యొక్క రుజువుతో బైబిలు నిర్మింపబడినదైయుంది. బైబిలు నిజంగా దేవుని యొద్దనుండి వచ్చిందని నమ్మడానికి నీకు సమస్య ఉంటే, నీవు ఆ గ్రంథము చేరువకు వెళ్లి దానితో పరిచయం పెంచుకో. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును;

వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" అని పౌలు అన్నాడు (రోమా 10:17).

ఉదహరించడానికి, దోచుకొనిపోయేవారికి నేను భయపడి నావద్ద ఒక తుపాకీని ఉంచుకున్నానని అనుకో. ఒకరోజు దోచుకొనేవాడు నా యింటిలో జొరబడినట్టు నేను చూచానని కూడా అనుకో. నా దగ్గరనున్న తుపాకీతో అతన్ని భయపెట్టి పారిపోయేలా చేయగోరాను. అప్పుడు నేను ఏమి చేస్తాను?

రెండింటిలో ఏదో యొక మార్గాన్ని నేను కోరుకుంటాను. నేను లైట్లువేసి నా తుపాకీని చూపి, "నీవు ఈ తుపాకీని చూస్తున్నావా? దీనికి ఖాళీ పీపా ఉంది. చివరిలో తుపాకీ గుండు అమర్చబడియుంది. ఆ బుల్లెట్‌లో తుపాకీ పొడి ప్రేలుడు మూత ఉంది. నేను మీట నొక్కానంటే, ... నీ ఒంటిలోగుండా పెద్ద రంధ్రం చేసికొంటూ వెళ్లుతుంది అని చెప్పవచ్చు."

లేదా, మరోవైపు, గాలిలోనికి కొన్ని సార్లు పేల్చవచ్చు! ఇది చాలా ఫలభరితంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది!

బైబిలును గూర్చి మనం బహు దీర్ఘంగా మాట్లాడుకోవచ్చు, కాని బైబిలు శక్తివంతమయ్యిందని మనం మనస్సులో ఉంచుకోవాలి. "సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగలది" (హెబ్రీ. 4:12). అది వ్యక్తుల యొక్కయు, దేశముల యొక్కయు, చరిత్ర యొక్కయు గమనాన్ని సహితము మార్చివేసింది.

బైబిలు దేవుని యొద్దనుండి వచ్చిందనడానికి కట్టకడపటి రుజువును వాంఛించి నట్లయితే, నీ జీవితంలో దానికొక తరుణమిచ్చి చూడు. నీ జీవితానికి దానిని వర్తింప జేసికొని చూడు. దానికి "సత్య వలయం" ఉందని జె. బి. ఫిలిప్స్ అన్నాడు.

## దేవుడు నరుని ప్రేమించి ఆయన వానికి సహాయము చేయగోరుతున్నాడని నమ్మడం న్యాయ సమ్మతమైయుంది

మనం ఈ లోకం చుట్టు కలయజూచినప్పుడు, దేవుడు మన అనుదిన అవసరాల విషయమై అక్కరగలవాడని, ఆయన ఒక వ్యక్తియై ఉన్నాడని మనం ఒప్పింపబడక తప్పదు. దాన్ని నేను సంపూర్ణంగా అర్థం చేసికోలేకపోయినా, దేవుడు నన్ను ప్రేమిస్తున్నా డన్నది విదితమే.

కావాలనుకుంటే దేవుడు లోకాన్ని కేవలం కర్తవ్యమైనదిగా – శరీరము యొక్క అవసరతను మాత్రమే తీర్చేదిగా చేసియుండేవాడేగాని – ఆయన దానిని అలా చేయలేదు. దానిని ఆయన రమ్యమైనదిగా చేశాడు. ఆయన పుష్పాలను చేశాడు, రంగురంగుల పక్షులను చేశాడు. ఆయన చేసినది యావత్తు "మంచిదిగా ఉంది" (ఆది. 1:31).

ఏదెను తోటలో, (1) "కన్నులకు అందమైనవియు," (2) "ఆహారమునకు మంచివియు నైన ఫల వృక్షాలను" పుట్టించాడు (ఆది. 2:9). నరునికి "సాటియైన సహాయమును" చేసినప్పుడు, పిల్లలను కనగలిగిన ఒక మాంసపు ముద్దను ఆయన చేసియుండేవాడే కాని, దానికి బదులు పురుషుని జీవితాన్ని కృపతో తాకగల ఒక రమ్యమైన జీవిని ఆయన నిర్మించాడు.

మానవుని అవసరాలను గూర్చి మనం ఆలోచించేటప్పుడు, నైతికమును ఆత్మ సంబంధమైన వాటి యొద్దకు చివరిగా వచ్చి చేరుకుంటాం. ప్రతి వ్యక్తియు ఏదో సమయంలో ఆత్మసంబంధమైన వాంఛలుగలవాడై యుండలేదా? అయినా, దేవుని ప్రమాణాలనుండి తాను పడిపోలేదని ఎవడైనా చెప్పగలడా? ప్రతి మనిషి ఏదో ఒక సమయంలో నిస్సహాయ స్థితిలో నిలిచి తన కంటె పెద్దవారి సహాయం కోరియుండలేదా? "అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోతున్నారని" బైబిలు అంటుంది (రోమా 3:23).

అప్పుడు, దేవుని ప్రేమను, ఆయన అక్కరను ఎరిగి దేవుడు మన కొరకు ప్రసాదించిన ఆత్మసంబంధమైన ఏర్పాట్లను చదవడంలో ఆశ్చర్యపోము. పాపము యొక్క శిక్షను దేవుడు తన కుమారునియందు విధించి, ఆ క్రీస్తు యేసునందు ఆత్మసంబంధమైన సహాయము లభించడం కొనసాగేలా ఆయన ఏర్పాట్లు గావించాడు. దేవుని ప్రేమ యొక్క వెలుగులో, ఈ క్రింది లేఖన భాగాలు న్యాయ సమ్మతంగా ఉంటాయి:

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).
>
> ... లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను (1 కొరింథీ. 15:3, 4).
>
> ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు ... గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము (హెబ్రీ. 4:14-16).

## దేవుడు విధేయతను కోరుతున్నాడని నమ్మడం న్యాయ సమ్మతమే

మన ఆత్మ సంబంధమైన మేలుకొరకు దేవుడు ఏర్పాట్లు చేసినవాడైనా, ఆయన మనలను కేవలం (రోబోట్స్) మర మనుష్యులుగా చేయలేదు. లోబడుటకు ఆయన మనకు ఉపదేశాన్ని అనుగ్రహించాడు, అంతేగాక ఆయన మనకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాడు. స్వేచ్ఛగల నైతిక వ్యక్తులుగా ఆయన మనలను చేశాడు; కోరుకునే హక్కు మనకుంది. మనం విధేయులమవ్వవచ్చు లేదా లోబడకుండ ఉండవచ్చు. మనం ప్రేమించవచ్చు, ద్వేషింపనువచ్చు.

విశ్వాసాన్ని ఆధారం చేసికొనే రుజువులను సహా ఆయన మనకు దయచేశాడు. ఆయన తన ప్రేమను లెక్కలేనన్ని మార్గాల్లో ప్రదర్శించాడు. ఆయన మన వద్దనుండి విశ్వాసము, విధేయత, ప్రేమను కోరడంలో అన్యాయమేమైనా ఉందా?

- **విశ్వాసం**: "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను శ్రద్ధతో వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా" అని హెబ్రీ. 11:6 అంటుంది.
- **విధేయత**: "తనకు (క్రీస్తుకు) విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" అని హెబ్రీ. 5:10 అంటుంది.
- **ప్రేమ**: "దేవుడు ప్రేమాస్వరూపి, ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు" అని 1 యోహాను 4:8 అంటుంది.

దేవుడు మనలను (రోబోట్స్) మర మనుష్యులుగా చేయలేదు, ఎందుకంటే, మర మనుష్యుల యొక్క ప్రతిచర్య యాంత్రికమైనది, యాంత్రికంగా ఉండేది, అర్థ రహితమైనది. దానికి భిన్నంగా, స్వతంత్రం వారి ప్రతిస్పందన అర్థ సహితమైనది.

దేవుడు మన నిమిత్తము చేసిన యావత్తును మనం ఆలోచించినప్పుడు, గలతీ. 5:6లో సంక్షిప్తం చేయబడిన ప్రతిచర్యను ఆయన ఎదురు చూడడం, కోరుకొనడం న్యాయమే: అది "ప్రేమవలన కార్య సాధకమైన విశ్వాసం."

ఈ చర్చను మనం గొప్పగా పొడిగించవచ్చు, ఎందుకంటే దేవుడు కావలెనని కోరిన ప్రతిచర్యకు సంబంధించిన సందేశంతో క్రొత్త నిబంధన నింపబడింది – మన పతనంతో ఒక "లింకును" కలిపి ప్రస్తుతానికి మనం ముగించుకోబోతున్నాం.

## ఒకనాడు తన విషయమై లెక్క చెప్పడానికి దేవుడు మనిషిని పిలుస్తాడని నమ్మడం న్యాయ సమ్మతమే

మనచుట్టు ఎక్కడ చూచినా, కేవలం ఈ జీవితం మాత్రమే కాదన్నట్టు సూచనలు మనకు కన్పిస్తాయి. అమరత్వమనే భావన ప్రతి జనములోను ఉన్నట్టు బయలుపడుతుంది. నిజ దేవునినుండి బహుగా దూరస్థులైన జనులతో సహితం, ఈ జీవిత కాలం గడచిన తరువాత జీవాన్ని గూర్చిన ఆలోచన ఉన్నట్టు కన్పిస్తుంది.[7]

రాబోయే జీవాన్ని గూర్చి, ఈ జీవిత కాలంలో మనకు అనుగ్రహింపబడిన వాటిని మనం ఎలా సద్వినియోగం చేసికొన్నామో దాని విషయమై లెక్క అడగడానికి దేవుడు మనలను పిలుస్తాడనే విశ్వాసము న్యాయమైనదే: ఆశీర్వాదములు, అవకాశాలు, సవాలులు ఎన్నో మనకు లభించాయి. వీటి విషయంలో మనం గృహనిర్వాహకులవలె ఉన్నాం, "గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడై యుండుట అవశ్యకము" అని 1 కొరింథీ. 4:2 అంటుంది.

లెక్క చెప్పవలసిన ఆ దినాన్ని బైబిలు "తీర్పు దినము" అని పిలుస్తుంది. "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" అని హెబ్రీ. 9:27 అంది.

తీర్పు అనే భావన న్యాయమైనదేనని నేను నమ్ముతున్నాను. ఈ జీవిత కాలంలో

అనేక పర్యాయములు "పుస్తకాలు బ్యాలన్స్ కావు." దుష్టులు తరచుగా వర్ధిల్లుతారు; మంచివారు తరచుగా అణచబడతారు. దుష్టులు స్వేచ్ఛగా వదలిపెట్టబడతారు, నిష్కపటులు బాధలనుభవిస్తారు. దేవుడున్నట్టయితే, తప్పక తప్పులు ఒప్పులుగా చేయబడే దినం, సమస్యలన్నీ నీతినిబట్టి తీర్మానం చేయబడే దినం ఉందని నమ్మడం న్యాయమే.

అంటే దాని అర్థం, "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగించ"డానికి గాను మనం ఒకనాడు దేవుని యెదుట నిలువవలసి వస్తుంది (రోమా 14:12).

## ముగింపు

మన ఆలోచనా గొలుసులో ఉన్న "లింకులు" యిక్కడ యివ్వబడ్డాయి: వీటిని నమ్మడం న్యాయమే ...

- దేవుడు ఉన్నాడు.
- ఆయన సమస్తాన్ని సృజించినవాడు – మరియు ఆయన ప్రత్యేకించి నరుని నిర్మించాడు.
- ఆయన నరునికి ప్రత్యక్షత నిచ్చాడు – మరియు ఆయన ప్రత్యక్షత బైబిలే.
- ఆయన నరుని ప్రేమించి, సహాయం చేస్తాడు – ఆత్మసంబంధంగా వానికి ఆయన క్రీస్తు ద్వారా సహాయం చేస్తాడు.
- ఆయన వానియొద్దనుండి ప్రత్యుత్తరం కోరతాడు, ఎదురు చూస్తాడు.
- శరీర, ఆత్మసంబంధమైన ఆశీర్వాదాలను, అవకాశాలను అతడు ఎలా ఉపయోగించాడో వాటన్నిటి విషయంలో కడకు దేవుని ఎదుట నిలిచి లెక్క చెప్పవలసియున్నట్టు నమ్మడం న్యాయమే.

ఆ దినంకొరకు సిద్ధపడడంలో ఇటీవల నీవు ఏమి చేశావు?

మనం ఈ పాఠాన్ని ముగిస్తూ ఉండగా, ప్రభువైన యేసుక్రీస్తువారి ప్రశ్నకు తిరిగి వద్దాం: "అయినను మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" ఈ ప్రశ్నను మన వ్యక్తిత్వానికి వర్తింపజేసికొందాం: "మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన నీ హృదయములో విశ్వాసముండుట కనుగొనునా?" ప్రశ్నలలో యిది నీకు ప్రాముఖ్యమైన భాగమైయుంది.

"నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుమని బిగ్గరగా చెప్పిన" వానిని పోలి నీవు ఉండవచ్చు (మార్కు 9:24). విశ్వాసము లోపించినట్లయితే, అది కేవలం విద్యా సంస్థకు సంబంధించినదైతే, లేక నీ జీవితాన్ని సంపూర్ణంగా ప్రభువునకు సమర్పించుకొనడానికి చాలనిదైయుంటే – ఆయన వచ్చునప్పుడు నీ విశ్వాసము ప్రేమతో పని చేయునదై యుండినట్లు కనుగొనేలా బైబిలు చదివి, పఠించి లోబడు!

## సూచనలు

[1]మన ప్రపంచం ప్రధానంగా క్రమము, నమూనాగలదై యుంది. “దుష్టత్వం యొక్క సమస్యను” మనం ఎదుర్కోవలసి వచ్చినప్పుడు, అవిశ్వాసికి అంతకంటే గొప్పదైన సవాలు ఎదురౌతుంది. “మంచి యొక్క సమస్యను” గూర్చి తాను వివరింపవలసివచ్చును. [2]విశ్వం సైకిల్‌లా మాటిమాటికి తిరిగి వస్తుందనే సిద్ధాంతం నేనెరుగుదును గాని, విజ్ఞాన శాస్త్రమెరిగిన వాస్తవాలకు అది విరోధంగా నిలిచి, సపోర్టు లేనిదైయుంది. [3]ఈ విషయాన్ని గూర్చి చర్చించడానికి సమయం చాలదు. దేవుని గూర్చిన రుజువులను గూర్చి వ్రాసిన రచయితలలో ఒకడు, ప్రతి దానిని గూర్చిన మన గ్రహింపు ప్రకృతి సిద్ధమైనదే గాని నేర్చుకొన్నది కాదంటాడు. “అది ఎక్కడనుండి వచ్చింది?” “దాన్ని ఎవరు చేశారు?” అని ప్రతి బిడ్డ అడగడం సహజం. [4]వందల వేలకొలది డాలర్ల ఖరీదు చేసే ఒక యంత్రాన్ని నేను టి.వి.లో చూచాను. దానిచేత పని చేయించడానికి ఎంతో శిక్షణ కావాలి. మానవ హస్తం చేసే పనుల్లో అది కొన్నింటిని జరిగిస్తుంది. [5]నిత్యత్వానికి వెళ్లే మార్గంలో లోకం కేవలం ఒక ఆగు చోటు అన్నట్టు బైబిలు తెలుపుతుంది; అయినా, మనం యిక్కడ ఉన్న కాలంలో, బైబిలు మనకు సమృద్ధియైన జీవాన్ని యిస్తుంది. [6]అనేక దేశాల్లో నేడు బైబిలుకు ఏ మాత్రం ప్రభావం లేదు. గతంలో బైబిలు ప్రభావం కలదైయున్నందున, ... దాని ప్రతిపాదనలు సత్యమైనవిగా చెలామణి అయ్యాయి. [7]తరువాత జీవితంలో మృతులు ఉపయోగించుకుంటారనే నమ్మికతో సమాధులలో భోజనము యితర పదార్థాలను పెట్టేవారిని గూర్చి ఆలోచించు.

### విశ్వాసం యొక్క తలంపులు

“విశ్వాసమంటే, దేవుని వాక్యమందు నమ్మికయుంచడం, మనం చూడని దానియందు, మరియు వాటి బహుమానం మనం నమ్మిన దానిని చూచి ఆనందించడమే.”

ఆగస్టీన్

“విశ్వాసమనేది మనస్సు యొక్క హృదయమై యుంది.”

పేరు తెలియదు

“విలువ ఏదైన ఉన్న పనియంతా విశ్వాసంతో చేయబడుతుంది.”

ఆల్బర్ట్ స్వీజర్

“అది విశ్వాసము, క్రియలు కాదు; అది విశ్వాసము లేక క్రియలు కాదు; విశ్వాసమే పని చేస్తుంది.”

పేరు తెలియదు